### ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే సహించం

# ఖమ్మం జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ షేక్.అఫ్జల్ హసన్



**ఖమ్మం కలెక్టరేట్; కెరటం న్యూస్**

ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే సహించమని ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, జేఏసీ చైర్మన్ షేక్.అఫ్జల్ హసన్ గ బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో మంగళవారం వైద్యం వికటించి చనిపోయిన మృతుని బంధువులు ఆగ్రహంతో హాస్పిటల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు పై దాడి చేసి చేయి చేసుకోవడాన్ని ఉద్యోగుల జేఏసీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఉద్యోగ జేఏసీ చైర్మన్ షేక్.అఫ్జల్ హసన్ తెలిపారు.ఏ సమస్యనైన సామరస్యంగా ఇరుపక్షాలు కూర్చొని మాట్లాడి సమస్యను పరిష్కరించాలి. కానీ ఉద్యోగులపై దాడులకు తెగబడితే ఊరుకోమని ఆగ్రహం వ్యక్తం చేశారు... మృతుల బంధువులను రెచ్చగొట్టి, దాడులు చేయించిన రాజకీయ పక్షాల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉద్యోగులపై దాడులకు పురికొలిపే వైఖరిని మార్చుకోవాలని సూచించారు. గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి. కార్యదర్శి కస్తాల సత్యనారాయణ. ఖాజామియా, నయీమ్, టీ ఎన్ జీ ఓ జిల్లా కార్యదర్శి సాగర్. నందగిరి శ్రీను, డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హకీమ్, వేణు, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య తదితరులతో కలిసి ఒక ప్రకటనలో తమ నిరసన వ్యక్తం చేసినారు.

### మూడు కుళ్లిపోయిన మృతదేహాలకు అంత్యక్రియలు

# మానవత్వం చాటుకున్న అన్నం ఫౌండేషన్



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు కుళ్లిపోయిన మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఇటీవల డోర్నకల్ రైల్వే పోలీస్ పరిధిలోని గుండ్రాతిమడుగు గార్ల రైల్వే స్టేషన్ల మధ్యన గుర్తు తెలియని కుళ్ళిపోయిన మృతదేహం రైలు పట్టాల దగ్గర మురుగు కాలవలో కుళ్ళిపోయిన దశలో ఉండగా డోర్నకల్ రైల్వే పోలీస్ వారు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా ఖమ్మం నుండి ఘటనా స్థలానికి చేరుకున్న అన్నం ఫౌండేషన్ రైల్వే పోలీస్ వారి సమక్షంలో కుళ్ళిపోయిన మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించగా మృతుని వద్ద ఆధార్ కార్డు మరియు ఈ శ్రమ కార్డ్ ఉండగా దానిలో లభించిన ఫోను నంబరు ఆధారంగా మృతుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని తెలిసినది పోలీస్ వారు ఇతని లాస్ట్ కాల్ ఆధారంగా డిసెంబర్ ఆరో తారీఖున రైలు నుండి జారిపడి మృతి చెందిన వాడిగా గుర్తించినారు ఇట్టి సమాచారాన్ని కుటుంబ సభ్యులకు పోలీసు వారు తెలియపరచగా మేము పేదవారైనందున కుళ్ళిన మృతదేహాన్ని అంత దూరం తీసుకుపోలేము మీరే దహన సంస్కారం చేయమనగా పోలీస్ వారు మృతదేహానికి పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు అన్నం ఫౌండేషన్‌కి దహనసంస్కారాల నిమిత్తం అప్పగించినారు. మరొక మృతదేహం ఖమ్మం అర్బన్ పోలీస్ పరిధిలోని మునేరు ఏటిలో గుర్తుతెలియని మృతదేహం కుళ్ళిపోయి పురుగులు పట్టిన దశలో నడిఏటిలో ఉండగా అర్బన్ పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని ఖమ్మం మాచిరికి తరలించి శవం కోసం ఎవరూ రానందున దహన సంస్కార నిమిత్తం అర్బన్ పోలీసులు పోస్టుమార్టం చేయించి అన్నం ఫౌండేషన్ కి అప్పగించినారు మరొక గుర్తు తెలియని మృతదేహం మధిర జిఆర్పి అవుట్ పోస్ట్ పరిధిలోని బోనకల్ మోటమర్రి రైల్వేస్టేషన్లో మధ్యన రైలు నుండి జారిపడి గుర్తుతెలియని మగ వ్యక్తి మృతి చెంది ఉండగా మధిర జి అర్ పి పోలీసు వారు అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇచ్చి మృతదేహాన్ని ఖమ్మం మార్చురికి తరలించగా ఐదు రోజులైనా ఇట్టి శవం కొరకు ఎవరూ రానందున పోస్టుమార్టం చేయించి అనాధ శవంగా రైల్వే పోలీసు వారు ద హన సంస్కారం కొరకు అన్నం ఫౌండేషన్ కి అప్పగించినారు ఈ మూడు మృతదేహా లను నగరంలోని బల్లేపల్లి వైకుంఠధామంలో దహన సంస్కారం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సేవా సభ్యులు పాల్గొన్నారు

# మధిరలో బిఆర్ఎస్ సన్నాహాక సమావేశం



**మధిర, కెరటం న్యూస్**

ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభ కి సంబంధించి మధిర లో జరుగుతున్న సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రులు తన్నీరు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఎంపీలు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర ,ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కోటేశ్వరరావు తదితరులు

### ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సాయం

# షర్మిలమ్మ ఆదేశాల మేరకు సాయం అందజేసిన నంద్యాల



**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు బుధవారం పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో మంగ్రాజుపల్లి భూక్య సైదులు రామచంద్రపురం మారుగంటి శేషయ్య చెరువు మాదారం మారుతి పుల్లయ్య రాజేశ్వరపురం నాయిని లక్ష్మి రాజేశ్వరపురం ఎస్.కె బందిని ఇటీవల చనిపోయిన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించిన వైఎస్ షర్మిలమ్మ వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర్ రెడ్డి అలాగే చెన్నార గ్రామంలో ఆవుల వెంకటేశ్వరరావు యాక్సిడెంట్ లో కాలు విరిగిన జరిగింది వారికి 5000 రూపాయలు అందించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన సాంబయ్య ఇల్లు దగ్ధం కావడంతో వారికి కూడా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలేరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు నేలకొండపల్లి మండల అధ్యక్షులు గూగులోతు రూప్ల నాయక్ మండల మహిళా అధ్యక్షురాలు గుడివర్తి స్వరూప రాణి మండల ప్రధాన కార్యదర్శి చిట్యాల సైదా బాబు బిసి సెల్ మండల అధ్యక్షులు తోట భద్రయ్య బీసీ నాయకులు బోయిన ఉపేందర్ ఖమ్మం జిల్లా యూత్ నాయకుడు లావూరి కోటేశ్వరరావు ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు నాగేశ్వరావు మండల నాయకులు జిడుగు గోపి నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు రేలా నరసింహారెడ్డి రామచంద్రపురం గ్రామ అధ్యక్షుడు సైదిరెడ్డిఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కె న్యూస్ ఛానల్ ను ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

కార్పొరేట్ ఛానళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా సకల హంగులతో... ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో... కనీవిని ఏరుగని రీతిలో ఖమ్మంజిల్లా కేంద్రంగా రైట్ ఛాయిస్ అకాడమీ ఛైర్మన్ మెండెం కిరణ్ కుమార్ నేతృత్వంలో పాతబస్టాండ్ కు అతిచేరువలోని మెడినోవా హాస్పటల్ భవన సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ' కె న్యూస్ ఛానల్ ' ను పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ' కె న్యూస్ ఛానల్ ' పనిచేస్తూ భవిష్యత్తులో ప్రతి ఒక్కరి మన్ననలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వందలాదిమంది నిరుద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దిన మెండెం కిరణ్ కుమార్ సమాజానికి మంచి చేయాలనే సద్దుదేశ్యంతో మరో అడుగు ముందుకేసి ఛానల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఛానల్ అధినేత మెండెం కిరణ్ కుమార్, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, దుంపల రవికుమార్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, ఉ మ్మినేని కృష్ణ, మందడపు నాగేశ్వరరావు, బోడా శ్రావణ్, దుర్గా, ప్రదీప్ తదితరులు ఉన్నారు.